www.aksharadarbar.com
గురువారం 25, జూలై 2024

# అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :146 | పేజీలు : 04 | వెల : 05

శాంతిభద్రత పరిరక్షణలో

## అలసత్వం వద్దు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

03

సబ్ రిజిస్ట్రార్ అక్రమాలను ముందే చెప్పిన అక్షర దర్బార్
వరుస కథనాలతో ఏసీబీ వల

# పాపం పండింది.. పట్టుబడింది..

### ఏసీబీ వలలో పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత

పాపం పండింది. అక్రమాల పుట్ట పగిలింది. పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు చిక్కింది. ఓ ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ కోసం బాధితుల నుంచి గురువారం రూ. 80 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడింది. మరో రెండు మూడు రోజులు లేదా ఈ నెలాఖరులోగా పరకాల నుంచి ఆమె బదిలీపై వెళ్లాల్సి ఉండగా, అవినీతి నిరోధకశాఖ అధికారులకు దొరికిపోవడం కలకలం రేపింది. సునీత అవినీతి, ఆక్రమాలకు అంతేలేదని, ఇప్పటికైనా పాపం పండిందని సబ్ రిజిస్ట్రార్ బాధితులు సంబురాలు చేసుకుంటుండటం గమనార్హం. పరకాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమాలను 'అక్షరదర్బార్' ఇటీవల వెలుగులోకి తెచ్చింది. ముడుపులు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్న వైనంపై వారం రోజులపాటు వరుసగా సంచలన కథనాలు ప్రచురించింది. వెహికల్ డ్రైవర్‌ను ముందుపెట్టి సబ్ రిజిస్ట్రార్ యథేచ్చగా సాగించిన అవినీతి దందాను బట్టబయలు చేయడం డిపార్ట్‌మెంట్‌లో తీవ్ర చర్చనీయాంశమైంది. 'అక్షరదర్బార్' కథనాలు, బాధితుల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పరకాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టిసారించారు. ఆఫీస్‌లో అసలేం జరుగుతోందన్న దానిపై గట్టి నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే నేడు సబ్ రిజిస్ట్రార్‌ను వలపన్ని పట్టుకున్నారు. కాగా గత మార్చిలో లంచం తీసుకుంటూ మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఏసీబీ అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. అక్రమాస్తుల కేసులో అరెస్టై జైలుకు వెళ్లిన విషయం కూడా విధితమే. ఈక్రమంలోనే నాలుగు నెలల తర్వాత వరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోవడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- రూ.80 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు
- బదిలీకి ముందే చిక్కిన అవినీతి తిమింగళం
- హర్షం వ్యక్తంచేస్తున్న బాధితులు
- అక్షర దర్బార్ వరుస కథనాలపై డిపార్ట్‌మెంట్‌లో తీవ్ర చర్చనీయాంశం
- ఎట్టకేలకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన వైనం

02

## ఏసీబీ ట్రాప్‌లో పాల్వంచ టౌన్ ఎస్సై రాము

రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

దామెరతోగు అడవుల్లో

## ఎన్ కౌంటర్

- మావోయిస్టు అశోక్ మృతి
- ఆయన స్వగ్రామం గణపురం మండలంలోని బుద్ధారం
- ఎన్ కౌంటర్ పై మావోయిస్టు పార్టీ ప్రకటన
- సంస్మరణ వారోత్సవాలకు ముందు ఘటన

03

## రూ. 2,91,159 కోట్లు

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఇది

వ్యవసాయానికి రూ.72, 659 కోట్లు

- రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు
- మూలధన వ్యయం రూ.33,487 కోట్లు
- 2023 డిసెంబర్ నాటికి రాష్ట్ర అప్పు రూ.6,71,757 కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క
- గత పదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం అప్పు పది రెట్లు పెరిగిందంటూ మండిపాటు

04

ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన పరకాల సబ్ రిజిస్ట్రార్, ప్రైవేట్ ఆపరేటర్

- ఏసీబీ వలలో పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత
- ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్
- రూ. 80 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు
- బదిలీకి ముందే చిక్కిన అవినీతి తిమింగలం
- హర్షం వ్యక్తంచేస్తున్న బాధితులు
- సబ్ రిజిస్ట్రార్ అక్రమాలపై 'అక్షరదర్బార్' వరుస కథనాలు
- డిపార్ట్‌మెంట్‌లో తీవ్ర చర్చనీయాంశం
- నిఘాపెట్టిన అవినీతి నిరోధక శాఖ..
- ఎట్టకేలకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన వైనం

# పాపం పండింది

**అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**

పాపం పండింది. అక్రమాల పుట్ట పగిలింది. పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు చిక్కింది. ఓ ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ కోసం బాధితుల నుంచి గురువారం రూ. 80 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడింది. మరో రెండు మూడు రోజులు లేదా ఈ నెలాఖరులోగా పరకాల నుంచి ఆమె బదిలీపై వెళ్లాల్సి ఉండగా, అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరికిపోవడం కలకలం రేపింది. సునీత అవినీతి, అక్రమాలకు అంతేలేదని, ఇప్పటికైనా పాపం పండిందని సబ్ రిజిస్ట్రార్ బాధితులు సంబురాలు చేసుకుంటుండటం గమనార్హం. పరకాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమాలను 'అక్షరదర్బార్' ఇటీవల వెలుగులోకి తెచ్చింది. ముడుపులు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్న వైనంపై వారం రోజులపాటు వరుసగా సంచలన కథనాలు ప్రచురించింది. వెహికల్ డ్రైవర్‌ను ముందుపెట్టి సబ్ రిజిస్ట్రార్ యథేచ్ఛగా సాగించిన అవినీతి దందాను బట్టబయలు చేయడం డిపార్ట్‌మెంట్‌లో తీవ్ర చర్చనీయాంశమైంది. 'అక్షరదర్బార్' కథనాలు, బాధితుల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు

పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

పరకాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టిసారించారు. ఆఫీస్‌లో అసలేం జరుగుతోందన్న దానిపై గట్టి నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే నేడు సబ్ రిజిస్ట్రార్‌ను వలపన్ని పట్టుకున్నారు. కాగా గత మార్చిలో లంచం తీసుకుంటూ మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఏసీబీ అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. అక్రమాస్తుల కేసులో అరెస్టై జైలుకు వెళ్లిన విషయం కూడా విధితమే. ఈక్రమంలోనే నాలుగు నెలల తర్వాత పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోవడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

## అసలేం జరిగింది

హనుమకొండ జిల్లా పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. అధికారుల కథనం ప్రకారం.. పరకాల మునిసిపాలిటీ పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన లడే సాంబలక్ష్మి తన ఇరువురు కుమారులు లడే శ్రీనివాస్, శ్రీకాంత్ కు మాదారం రెవెన్యూ పరిధిలో తన పేరున ఉన్న 9 గుంటల ఇంటి స్థలం గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించేందుకు పరకాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సంప్రదించింది. ఈక్రమంలో సబ్ రిజిస్ట్రార్ సునీత డాక్యుమెంట్ రైటర్ బొట్ల నరేష్ ద్వారా లంచం డిమాండ్ చేశారు. సాంబలక్ష్మి కుమారుడు శ్రీనివాస్ డాక్యుమెంట్ రైటర్ నరేష్ డిమాండ్ మేరకు రూ. 80 వేల నగదు అందిస్తుండగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో నరేశ్ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ప్రస్తుతం పరకాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## రూ.19,200 లంచం తీసుకుంటూ పట్టుబడిన తస్లీమా..

లంచం తీసుకుంటూ మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఏసీబీ అధికారులకు పట్టుబడటం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సామాజిక సేవ పేరుతో ప్రచారం పొందుతూ అక్రమాలకు పాల్పడుతున్న మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా నస్రిన్ అసలు నైజం ఏసీబీ అధికారుల దాడుల్లో బట్టబయలైంది. దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరీశ్ తన 128 గజాల స్థలానికి రిజిస్ట్రేషన్ కోసం గత మార్చి నెల మొదటి వారంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్‌ను సంప్రదించాడు. ఆమె సూచన మేరకు కార్యాలయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆలేటి వెంకటేశ్‌ను కలువగా.. ప్రభుత్వ ధర ప్రకారం గజానికి రూ.100 ఉంటుందని, కానీ ఇక్కడ మాత్రం గజానికి రూ.200 చొప్పున ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని వెంకటేశ్ చెప్పాడు. దీంతో హరీశ్ మళ్లీ సబ్ రిజిస్ట్రార్‌ను కలిశాడు. మొత్తం రూ.19,200 ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పింది. వెంటనే ఆయన వరంగల్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఒప్పందంలో భాగంగా హరీశ్ రూ.19,200ను వెంకటేశ్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు సబ్ రిజిస్ట్రార్ తస్లీమాతోపాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకటేశ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

## ఏసీబీ ట్రాప్ లో పాల్వంచ టౌన్ ఎస్సై రాము

పాల్వంచ టౌన్ ఎస్సై బాణాల రాము లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ కేసుకు సంబంధించి శ్రావణి అనే మహిళ నుంచి ఎస్సై రాము రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ కేసు వాదిస్తున్న న్యాయవాది లక్ష్మారెడ్డికి మహిళ ఈ విషయం చెప్పింది. దీంతో న్యాయవాది ఏసీబీ అధికారులకు సమాచారం అందించారు. తన ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా ఎస్సైని పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సబ్ రిజిస్ట్రార్ అక్రమాలపై 'అక్షర దర్బార్' వరుస కథనాలు

అయితే ఓకే..
లేకుంటే నో..!

03 Jun 2024 - Page 2
https://www.aksharadarbar.com/epaper/clip/1692

నిఘాపెట్టిన అవినీతి నిరోధక శాఖ

నాన్ లేఅవుట్
ఫుల్ బెనిఫిట్

01 Jun 2024 - Page 3
https://www.aksharadarbar.com/epaper/clip/1655

కొర్రీల కలెక్షన్

31 May 2024 - Page 1
https://www.aksharadarbar.com/epaper/clip/1632

# దామెరతోగు అడవుల్లో ఎన్ కౌంటర్

- మావోయిస్టు అశోక్ మృతి
- మృతుడి స్వగ్రామం గణపురం మండలంలోని బుద్ధారం
- ఎన్ కౌంటర్ పై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన
- సంస్మరణ వారోత్సవాలకు ముందు ఘటన

ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు అశోక్

అక్షర దర్బార్, గణపురం: ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దులో గురువారం ఎన్ కౌంటర్ జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం దామెరతోగు అటవీ ప్రాంతంలో ఉదయం 6 గంటలకు జరిగిన ఈ ఎన్ కౌంటర్ లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. మృతుడు భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమూరి అశోక్ అలియాస్ విజేందర్ (34) గా పోలీసులు గుర్తించారు.
ఈ ఎన్ కౌంటర్ పై మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం- అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. దామెరతోగు ఎన్ కౌంటర్ కు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు పూర్తి బాధ్యత వహించాలని, ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని పేర్కొన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఎన్ కౌంటర్లను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై మావోయిస్టు పార్టీ నిర్మూలన కోసం పోలీసులతో అడవులను జల్లెడ పడుతున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. జూలై 28 నుంచి ఆగస్టు 2 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం కావడానికి మూడు రోజుల ముందే దామెరతోగు ఎన్ కౌంటర్ జరగడం గమనార్హం.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్

## రుణమాఫీతో రైతుల్లో సంతోషం

### వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రుణమాఫీతో రైతులు సంతోషంగా ఉన్నారని జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు అన్నారు. గురువారం గణపురం మండలం మైలారం గ్రామంలో రుణమాఫీ పొందిన రైతులతో ముఖాముఖి నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామంలో రూ.లక్షలోపు రుణం పొందిన 62 మందికి రుణమాఫీ వర్తించిందని, అలాగే గణపురం మండలంలో 1974 మంది రైతులకు రూ.లక్షలోపు రుణం మాఫీ అయ్యిందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ మిరప పంటలో సమగ్ర యాజమాన్య సంరక్షణ చర్యలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

## శాంతిభద్రత పరిరక్షణలో అలసత్వం వద్దు

### భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : శాంతి భద్రతల పరిక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వొద్దని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి, వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. నేరస్థుడికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, సుభాష్ బాబు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

హాజరైన పోలీస్ ఉన్నతాధికారులు

## రైతులకు స్వీట్లు పంపిణీ

అక్షర దర్బార్, మహదేవపూర్ : మహదేవపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో రుణమాఫీ పొందిన రైతులకు గురువారం పాలకవర్గం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘంలో 172 మంది రైతులకు మొదటి విడత రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ జరిగిన రైతులకు వెంటనే తిరిగి రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు సహకార సంఘం, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు తోట సుధాకర్, ఇబ్రహీం, దాసరి సమ్మయ్య, కృష్ణారావు, తిరుపతి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు స్వీట్లు తినిపిస్తున్న పీఏసీఎస్ సభ్యులు

### చైర్మన్, సీఈవోకు సన్మానం

మహాదేవపూర్ పీఏసీఎస్ చైర్మన్ సల్ల తిరుపతి రెడ్డి, సీఈవో రాజబాబును గురువారం సంఘం సభ్యులు సన్మానించారు. జాతీయ సహకార అభివృద్ధి సమస్త ఎక్సలెన్స్ అవార్డు వచ్చిన సందర్భంగా సంఘం సభ్యులు సన్మానించారు. సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించిన చైర్మన్, కార్యాలయ సిబ్బందికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లారంలో గ్రామసభ

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలో మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ సుధాకర్ మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ పూడికతీత, దోమల నివారణ, విద్యుత్ బల్బుల ఫిట్టింగ్ తదితర సమస్యలపై సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇంటి పన్ను, లైసెన్స్ ఫీజు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తులు, సిబ్బంది

### సభ నిర్వహణపై గ్రామస్తుల ఆగ్రహం

మల్లారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ నిర్వహించడంపై గ్రామస్తులు లింగన్నపేట మురళి, జంబోజు రమణయ్య, తిర్రి రాజేశం, రేవెల్లి లింగయ్య, గిరినేని రాజు, పురుషోత్తంతో పాటు పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పెషల్ అధికారుల పాలనలో ప్రజల ప్రమేయం లేకుండా అధికారులు ఏకపక్షంగా ఎలా తీర్మానాలు చేస్తారంటూ నిలదీశారు. కార్యదర్శి ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియపరిచకుండా తనకు నచ్చిన మాజీ వార్డు సభ్యులైన ఒకరిద్దరికి మాత్రమే సమాచారం ఇచ్చి స్పెషల్ అధికారి, కార్యదర్శి రహస్యంగా పంచాయతీ గదిలో గ్రామ సభ నిర్వహించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం పై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఏమాత్రం పట్టించుకోకుండా కార్యదర్శి నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.

సర్టిఫికెట్ అందజేస్తున్న డీఆర్డీవో నరేష్

## కమ్యూనిటీ ప్లాంటేషన్ సందర్శించిన డీఆర్డీవో

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మండలంలోని ఎలికేశ్వరం పరిధిలోని కమ్యూనిటీ ప్లాంటేషన్ ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నరేష్ గురువారం సందర్శించారు. వనమోత్సవాన్ని త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం చిరుధాన్యాలతో తినుబండారాల తయారీలో శిక్షణ పొందిన లక్ష్మీబాయి మండల సమాఖ్య సంఘం సభ్యులకు 30 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, నాబార్డ్ ఏజీఎం రవికుమార్, సీడీపీఓ రాధిక, ఏపీఓ రమేష్, ఏపీఎం రవీందర్,ఈసీ శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ గాయత్రి పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డికి మాతృ వియోగం



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి తల్లి వరమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. పట్టణానికి చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు, పలువురు వరమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తిరుపతిరెడ్డిని పరామర్శించారు.

# రూ.2,91,159 కోట్లు

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఇది

**అక్షర దర్బార్, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రూ.2,91,159 కోట్లతో పూర్తిస్థాయి బడ్జెట్ను శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క గురువారం ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు కాగా మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా ప్రకటించారు. కీలక రంగాలైన వ్యవసాయానికి రూ.72,659 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ.29,816 కోట్లు, నీటి పారుదల రంగానికి రూ.22,301 కోట్లు కేటాయించారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న దాశరథి కవితతో భట్టి బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ఆవిర్భావ సమయానికి రూ.75,577 కోట్ల అప్పు 2023 డిసెంబరు నాటికి రూ.6,71,757 కోట్లుకు చేరిందని మంత్రి భట్టి తెలిపారు. గత పది సంవత్స రాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పు దాదాపు పది రెట్లు పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

### ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అప్పులు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరవాత రూ.35,118 కోట్ల రుణాలు తీసుకోగా గత ప్రభుత్వం చేసిన రుణాలలో అసలు, వడ్డీలతో కలిపి రూ.42,892 కోట్ల బకాయిలను చెల్లించినట్లు భట్టి ప్రకటించారు. ఇప్పటివ రకు రూ.34,579 కోట్లను వివిధ పథకాలపై ఖర్చు చేశామని. ఈ పథకాల్లో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భరోసా, బియ్యంపై సబ్సిడీ ఉన్నాయని డిప్యూటీ సీఎం సభకు వివరించారు.

### తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,47,299

2023–24 సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,47,299 కోట్లుగా ఉందని భట్టి పేర్కొన్నారు. జాతీయ తలసరి ఆదాయం రూ.1,83,236. దీంతో పోల్చితే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,64,063 ఎక్కువగా ఉందన్నారు. అదే సమయంలో తలసరి ఆదాయం స్థాయిల్లో జిల్లాల మధ్య వ్యత్యాసం తీవ్రంగా ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.9,46,862 కాగా, వికారాబాద్ జిల్లా తలసరి ఆదాయం రూ.1,80,241. దీంతో రాష్ట్రంలోని జిల్లాల మధ్య ఉన్న ఆదాయంలో అంతరా లను తగ్గించడానికి తమ ప్రభుత్వం పలు విధానాలను రూపొందించి అమలు చేస్తోందని బడ్జెట్ ప్రసంగంలో భట్టి చెప్పారు.

- వ్యవసాయానికి రూ.72, 659 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు
- మూలధన వ్యయం రూ.33,487 కోట్లు
- 2023 డిసెంబర్ నాటికి రాష్ట్ర అప్పు రూ.6,71,757 కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క
- పదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం అప్పు పది రెట్లు పెరిగిందంటూ మండిపాటు
- ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం : కేసీఆర్

### త్వరలో జాబ్ క్యాలెండర్

గత ప్రభుత్వ విధానాలతో ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. దిద్దుబాటు చర్యలు చేపట్టి మేలైన ప్రాజెక్టులు నిర్మిస్తాం. కొత్త ప్రభుత్వ ఉద్యోగాల సృష్టి, నియామకాల్లో పారదర్శకతకు చర్యలు తీసుకుంటాం. త్వరలో నియామక ప్రణాళిక క్యాలెండర్ ప్రకటన చేస్తాం. బడ్జెట్ కేవలం అంకెల సమాహారం కాదు. బడ్జెట్ అనేది విలువలు, ఆశల వ్యక్తీకరణ కూడా. ఈ ఏడాదిలోనే రైతు కూలీలకు రూ.12 వేలు అందించే బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ ఏడాది నుంచే పీఎం ఫసల్ బీమా ప్రీమియం యోజనలో చేరాలని నిర్ణ యించుకున్నాం. రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. రైతులకు పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కల్పిస్తాం. వరి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం.. అని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికశాఖ మంత్రి తెలిపారు.

### బడ్జెట్ పై కేసీఆర్ మండిపాటు

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌ను చూస్తుంటే ఇది రైతు శత్రువు ప్రభుత్వం అని తేలిపో యిందన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఇది పేదల బడ్జెట్ కాదు.. రైతుల బడ్జెట్ కాదు.. ఎవరి బడ్జెటో రేపు మీకు విశ్లేషణలో తెలుస్తది. భవిష్యత్‌లో బ్రహ్మాండంగా చీల్చి చెండాడబోతాం అని కేసీఆర్ చెప్పారు.

## బురద జల్లే ప్రయత్నం మానుకోవాలి

### భట్టి విక్రమార్కపై హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్, అక్షరదర్బార్: రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని గత ప్రభుత్వ పాలన మీద బురద జల్లే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. భట్టి విక్రమార్క చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భట్టి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ఎల్పీలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 57 వేల కోట్ల అప్పులు తెచ్చుకుంటామని బడ్జెట్‌లో భట్టి విక్రమార్క ప్రతిపాదించారు. గత ప్రభుత్వం కంటే రూ. 17 వేల కోట్ల అప్పులు ఎక్కువగా తెచ్చుకుంటామని ప్రతిపాదించారు. గతంలో ఆర్థికమంత్రిగా నేను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ. 40 వేల కోట్లు ఎఫ్ఆర్‌బీఎం కింద అప్పులు ప్రతిపాదిస్తే, భట్టి విక్రమార్క మాత్రం రూ. 57 వేల కోట్లు ప్రతిపాదించారు. మా కంటే రూ. 17 వేల కోట్లు ఎక్కువగా చూపించారు అని హరీశ్‌రావు తెలిపారు.

## జీహెచ్ఎంసీలో కేటాయింపులివే..

**2024-25 వార్షిక బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రాజెక్టులకు భారీగా కేటాయింపులు జరిపారు.**

### కేటాయింపులు ఇలా..

- మెట్రో వాటర్ వర్క్స్- రూ.3,385 కోట్లు
- హైడ్రా సంస్థ- రూ.200 కోట్లు
- జీహెచ్ఎంసీలో మౌలిక వసతులు కల్పన- రూ.3,065 కోట్లు
- హెచ్ఎండీఏలో మౌలిక వసతుల కల్పన- రూ.500 కోట్లు
- విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణ- రూ.100 కోట్లు
- హైదరాబాద్ నగర అభివృద్ధికి- రూ10 వేల కోట్లు
- మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు- రూ.1500 కోట్లు
- ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు- రూ1525 కోట్లు
- పాతబస్తీ మెట్రో విస్తరణకు- రూ.500 కోట్లు
- మల్టీ మోడల్ సబర్బన్ రైల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్- రూ.50 కోట్లు
- ఔటర్ రింగ్ రోడ్డుకు- రూ.200 కోట్లు
- హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు- రూ.500 కోట్లు